ఎత్తికిరె సేసేలా

సత్యం శంకరమంచి

రామం ఉత్తరం చూసి తుళ్ళిపడ్డాడు.

గబగబా చదివేశాడు. నమ్మకంకోసం మళ్ళీ పైనుంచి కిందిదాకా చదివాడు. కింద సంతకంగా మూడక్షరాలు. ఒకనాడు ఆ మూడక్షరాలే తనకి లోకమని, ఈ జగత్తులోని సంగీతమంతా ఆ మూడు అక్షరాల్లోనే ఒదిగిపోయి వుందని భావించాడు. ఆశలూ, వూహలూ అన్నీ ఆమె చుట్టూ అల్లుకుని కాలం గడిపాడు. ఆమెని గురించిన ఆలోచనలే వూపిరిగా భవిష్యద్వసంతాలు భావించుకున్నాడు. రాబోయే మల్లెపూల కాలం తనూ ఆమే కలసి అనుభవిస్తామనుకున్నాడు. ఆ ఆశల్నీ, ఊహల్నీ అన్నింటినీ తెంపుకుని ఆమె నొదిలేసి ఇక్కడికి పరిగెత్తుకొచ్చి సంవత్సరం అవుతోంది. చల్లటి సాయంత్రాల ఆ పాతజ్ఞాపకాల తెరలు కెలకవేసినప్పుడు ఒక్కొక్క ముల్లే తీసేసుకుంటూ కాలం గడుపుతున్నాడు రామం.

శారద సోమవారం వస్తానని ఉత్తరం రాసింది.

ఎందుకొస్తోందో తెలియదు. వివరంగా రాయలేదు. ఆదివారం ఉదయాన బయలుదేరుతున్నాను. నువ్వు ఆ రోజు కొండలూ, సెలయేళ్లూ పట్టి తిరక్కుండా బస్ దగ్గిరికి రా. చాలా అవసరం. నామీద కోపంతో నువ్వుగాని బస్ దగ్గరకు రాకపోతే, నేను నిన్ను కలవకుండా తిరిగొచ్చేస్తే — అలా కాకూడదు. నువ్వు బస్ దగ్గిరికి తప్పక వస్తావు. చిరునవ్వుతో పలకరిస్తావు. అన్నీ అప్పుడు ... శారద.

రామం లేచి వొళ్ళు విరుచుకున్నాడు. ఆదివారం సాయంత్రానికి శారద వొస్తోంది.... అంటే ఇవ్వాళే. నరాల్లోకి కొత్త సత్తువ వొచ్చినట్లనిపించింది. గబగబా లేచి సిగరెట్ ముట్టించి గదంతా తిరిగాడు. బయట వాన జోరున కురుస్తోంది. జయపూర్ వానకి ఓ ప్రత్యేకత ఉంది. ఆస్థాన విద్వాంసుడిలా ఎప్పుడూ ఈ సంస్థానాన్ని అంటిపెట్టుకుని ఉంటుంది. ఆపకుండా నిలదొక్కుకుని రోజుల తరబడి నీళ్ళు పారబోయగల ధీమా ఈ వూరి వాన కొక్కదానికే

ఉంది. రాత్రెప్పుడో మొదలయింది; ఉదయం పదవుతున్నా తెరిపివ్వలేదు. రామం కోటు గుండెలమీదికి లాక్కుంటూ, బయటికి కెళ్ళి చూశాడు. ఆకాశం కని పించలేదు కనుచూపు దూరాన మేఘాలు కప్పుకున్న కొండలు — రామానికి ఆక లేస్తోంది. రోజూ ఈపాటికి మస్తుగా టిఫెన్ కొట్టేశేవాడు. సర్వెంట్ బాయ్ ఇంకా రాలేదు. పొద్దున్న తెచ్చిన కాఫీ ఫ్లాస్కులో ఇంకా ఉంటే పోసుకు తాగాడు. టైం చూస్తే పదింబావు. ఈ పాటికి పట్నాయక్ రావలసిందే. నాలుగు రోజుల క్రితం వేసుకున్న ప్లాన్ ప్రకారం తనూ పట్నాయక్ కలిసి ఇవాళ మల్కానగిరి అడవుల్లో విహరిం చాల్సి ఉంది. పట్నాయక్ వాళ్ళ ఇంట్లో అన్నీ తయారు చేయించి కారియర్ లో సర్దుకు రావాలి. రామం ముందుగానే చెప్పాడు. వంటకాలు అవమూనెకో చేయించొద్దని. రాత్రి మొదలయిన వాన చూసి మల్కానగిరి ప్రోగ్రాం కాన్సెల్ చేశాడేమో! అయినా జీవ్ లో వెళ్ళటం బంగళాలో మకాం చేయటం పెద్ద కష్టమేం కాదు. ఇలాంటి తిరుగుళ్ళలో వాన రామాని కెప్పుడూ పెద్ద అడ్డంకి కాదు. వాన తోడుచేసుకుని అంబుగూడా చిట్టడ వుల తిరగటం.. అక్కడి ఆదివాసీ జనంతో రగ్గులు కప్పుకుని చలిమంటలు వేసుకుంటూ వాళ్ళ పల్లెపాటలు వింటూ కాలం గడపటం అతనికి కొత్తేం కాదు. తోడుగా పట్నాయక్ ఉంటే వానకాదు కదా పిడుగులు పడ్డా చింతలేదు. ఇవాళ మల్కానగిరి ప్రోగ్రాం లేదని వాళ్ళింటి కెళ్ళి చెప్పొస్తే బావుండు - అస లీపాటికి సరంజామా వేసుకుని పట్నాయక్ ఇక్కడికి రావల్సిందే. బాయ్ కూడా ఇంకా రాలేదు.

రామం వరండాలో నుంచుని వాన చూస్తున్నాడు. ఆకాశం కరిగిపోయి ఘల్లుఘల్లున భూమ్మీద పడుతోంది. కొండ కొనన తెల్లటి మేఘం జెండాలా నుంచుంది.

సాహూ తడిసి వణుక్కుంటూ వచ్చాడు.

'ఏం, గొడుగు లేదా?'

'లేదు బాబూ'

'ఎందుకు లేదు......హాఁయ్.'

'ఇహిహి...' నవ్వేస్తాడు సాహూ, తెల్లటి పళ్ళన్నీ బయటపెడ్తూ.

సాహూది నల్లటి ముఖం. ఒత్తుగా వెనక్కు హైరోడ్ క్రాపింగ్, మెరు స్తున్న చిన్నకళ్ళు. వొడిగి వొదిగి దూర దూరంగా నడుస్తాడు ఒకసారి రామం కేకవేశాడు. 'ఎందు కంత గోడలు గుద్దుకుంటూ నడిచిపోతావ్? నా పక్క నడిస్తే నీ కేం షాక్ కొట్టదు. నే నేం అంటరానివాణ్ణి కాదు.

'బాప్రాబు బాబూ...' సాహూ భయం భయంగా కళ్ళు పెట్టాడు.

రామం నవ్వుతూ సాహూ భుజం

అంత వానలోనూ పట్నాయకి జీప దూసుకొచ్చింది. పట్నాయక్, అతని వెనకాల రెండు కారియర్లు. ఓ పేంబుట్ట పట్టుకుని డ్రైవరు పరుగెత్తుకొచ్చారు. పట్నాయక్ వచ్చేప్పటికి రామం మంచం మీద దుప్పటి కప్పుకుని, రోజూ రోడ్డుమీద కన్పించే పల్చటి, కోలకళ్ల చెవులరింగుల అమ్మాయిగురించి ఆలోచిస్తున్నాడు. ఆ అమ్మాయికీ శారదకీ ఎక్కడో పోలికుంది.

'ఏం రాంబాబూ! మన మల్కానగిరి ఎక్కడుంది,' తల తుడుచుకుంటూ అడిగాడు పట్నాయక్.

రామం మంచం దిగొచ్చి వొళ్ళు

యు వ

యం..

కుంటున్నాడు. పట్నానాయకు

తెలియక్కపోలేదు. ఆకాశాన్నీ చీకటి

ఆప్త బంధువులుగా చేసుకుని పడివున

రామాన్ని ఈపూర్తు తీసుకొచ్చి పూ:

పోసి ఈ మాత్రం మనిషిగా చేసి

అతనే. ఉత్తర్వం చదివి పట్నాయ

మాట్లాడలేదు. సాహూ ఇచ్చిన

తాగుతూ అన్నాడు. 'ఎందు కొస్తున్నట్లు

రామం తీ త్రప్పదించి బుజా లెగ

చెయ్యి వెల్లకిలా తిప్పాడు. తెలి

దన్నట్టు.

కాని ఒకటిమాత్రం నిజం. శా

...లంలో నేను ఎంత ...ష్టాన్నయినా భరించగలనుకాని నన్ను ...సి ఇంకొకళ్ళు జాలిపడే స్థితిలో ...దటాన్ని మాత్రం సహించలేను; బతుకు నే బతగ్గలను ఏ జాలి నా కేం ...ర్లే' దన్నాను. శారద కన్నీళ్ళు ...తుంది. నేను కన్నీళ్ళు చూడలేను; ...ర్యం అందమైన శారద కళ్ళనుంచి. ...ళ్ళ నొకళ్ళం సామకయి పర్చు ...ష్ఠం. గాయాలకు కట్లు కట్టుకున్నాం. ...హాసంగా చిరునవ్వులు నవ్వుకున్నాం. ...రోయాం.

...మేం విడిపోయిన పద్ధతి. మనసు

పట్నాయక్ వింటూ కూర్చున్నాడు. రామాన్ని నిశితంగా చూస్తున్నాడు. పట్నాయక్‌కి శారద ఆరోజు రాదని అనిపిస్తోంది. అతని లెక్కలప్రకారం ఒక్కసారి అదృష్టం కాదని వెళ్ళిపోయాక, తిరగొచ్చి కౌగలించుకోవటం అసంభవం. రామం జీవితంలో కొత్త ప్రకరణం మొదలెట్టాలి. పాత ప్రకరణాన్ని పొడిగించటం పట్నాయక్‌కి ఇష్టం లేదు. శారద ఇవ్వాళ రాదని పట్నాయక్ ఆశ. రామం విరుచుకుపడ్డాడు. చూద్దాం సాయంత్రం దాకా అనుకున్నాడు పట్నాయక్.

యువ

'జీప్‌ని తిప్పి పంపేస్తాను' అన్నాడు పట్నాయక్.

'ఊ' అన్నాడు రామం పేకముక్కలు కలుపుతూ.

మధ్యాహ్నందాకా పేకాడారు. సాహూచేత మరినాలుగు సిగరెట్ పెట్టెలు తెప్పించుకున్నారు. రామం ప్రతిఆటా ఓడిపోతున్నాడు. ఓడిపోతున్న కొద్దీ రామం ఇంకా సంతోషంగా ఆడుతున్నాడు. అతనికి ఓటమిని గుర్తించే స్థితిలేదు. రామం ఓడిపోయినప్పుడల్లా పట్నాయక్ అనుకునేవాడు-ఇవ్వాళ శారద రాదని

కేరియర్లు విప్పుకు తిని విశ్రాంతి తీసుకున్నారిద్దరూ పట్నాయక్ నిద్ర పోయాడు. రామం ఇంటికప్పుకేసి చూస్తూ పడుకున్నాడు. నిద్రపట్టలేదు. వరండాలో కుర్చీ వేసుకుని వాన చూస్తున్నాడు. నల్లటి కన్నెపడుచు తెల్ల పైట వేసుకున్నట్లు కొండమీద మేఘం మబ్బులు ఎక్కణ్ణించో పరుగెత్తుకొచ్చి, చిరకాలపు కోరికగా, తీరవి తమితో కొండకన్నెని గాఢంగా కౌగలించుకుని పొగలు పొగలుగా మారి కన్నీళ్లుగా కరిగి పోతున్నాయి.

నాలుగు కాకమునుపే రామం పట్నాయక్‌ని కేకేశాడు 'పొట్నాయిక్'అంటూ. ఒరియాలో అకారాన్ని ఒకారంగా పలుకుతారు. అలా పిలిస్తే పట్నాయిక్‌కి



కోపం. కళ్ళు తెరచి చూసి అటు పడుకున్నాడు.

'నాలుగవుతోంది లేవ్వయ్యా.'

'ఆరు గంటలకి బస్. ఇప్పుడెందుకు తొందర.'

రామానికి కాలు నిలవటంలేదు. ఒక
ట స్థిమితంగా కూర్చో బుద్ధి కావటం
వ. అటూ ఇటూ పచార్లు చేయటం
ుదలెట్టాడు.

* * *

ఆ రోజు తిరిగి తిరిగి ఇంటికి రాగానే
రో చెప్పారు—వీధి చివర సీతాయమ్మ
కి ప్రమాదంగా ఉందని. రామం చూద్దా
బయలుదేరి వెళ్లాడు. శారద తల్లి
చందగ్గర కూర్చుని విసనకర్రతో
ర్తోంది. శారద తల్లి ఆయాస
తోంది. ఆమెకు స్పృహ పోతోంది.
ద కళ్ళు ఎర్రగా వాచిఉన్నాయి.
ాన్ని చూసి శారద కూర్చున్న
నుంచి లేచింది.

'డాక్టరుని పిలువలేదాండి?'
లేదు...' అంది కొంగుతో కళ్లు
చుకొంటూ.

ామం బయటకు పరుగెత్తాడు
త్రి డాక్టరుతోపాటు శారద తల్లిదగ్గ
్డు. నుదుటిమీద తడిగుడ్డలు
్తూ, టెంపరేచర్ చూస్తూ గంట
కి మందలిస్తున్నాడు. శారద తల్లి
ం వారగా కళ్ళల్లో వొత్తులు వేసు
అలా తల్లివైపు చూస్తూనే ఉంది.
ట్లా కాస్సేపు పడుకోండి. మేం
్గా ఉంటాం' అన్నాడు రామం.
ాలేదు; మీరు...' మాటలు తెగి
ాయి. ఆ కళ్ళలో కృతజ్ఞత. తెల్ల
ాముకి స్పృహ వచ్చింది. ముగ్గుర్ని ముఖాలు తృప్తిగా వెలిగాయి. శారద తల్లికి గ్లూకోజు కలిపి ఇచ్చింది. తెల తెలవారుతూండగా శారద కాఫీ చేసి తెచ్చింది రామానికీ, డాక్టరుకీ. వాళ్ళు కాఫీ తాగుతూంటే అంది 'మీరు సమయానికి రాకపోతే...' చెంగుతో కళ్ళొత్తుకుంది 'మరేం పర్వాలేదు. మీ రట్లా అనుకోగూడదు' రామం అట్లాంటి మాటలు భరించలేడు. రామం డాక్టరూ మెట్లుదిగి వచ్చేస్తుంటే శారద గుమ్మం పట్టుకుని అలాగే చూస్తూ నుంచుంది. వెనకనుంచి ఆప్యాయంగా తనని కౌగలించుకున్న ఆ చూపులు రామాని కింకా జ్ఞాపకం

* * *

వాన తెరిపిచ్చింది. చలికి తన చుట్టూ తెల్లకంబళీ కప్పుకున్నట్లు కొండచుట్టూ మబ్బులు. పైన తల నల్లగా మొన తేలి కన్పిస్తోంది. పట్నాయక్ లేచి మొహం కడుక్కున్నాడు. టీ తాగుతూ సాహూని వెళ్ళి రిక్షా తీసుకురమ్మన్నాడు. రామం వద్దన్నాడు. పట్నాయక్, రామం రెయిన్‌కోట్లు గంబూట్లు తగిలించుకొని బైటపడ్డారు. రోడ్డుమీద రామం, నిల్చిన నీళ్ళలోంచి నడుస్తూండటం, నీళ్ళు చింద గొట్టటం లాంటివి చేస్తున్నాడు. 'కాసిని కాగితం పడవలు తెచ్చుకోకపోయావ్' అన్నాడు పట్నాయక్. రామం నుంచుని వెనక్కు విరగబడి నవ్వాడు. ఆకాశంలో ఓ తెల్లమేఘం గాలికి ఎగిరిపోతోంది.

ఇద్దరూ బస్‌స్టాండ్ జేరేసరికి మళ్ళీ వాన మొదలయింది. వానని తిట్టుకుంటూ హోటల్ వరండాలోకి చేరుకున్నారిద్దరూ. వాన ఫెళఫెళ కురుస్తోంది. గంటముందుగానే చీకటిపడింది. మబ్బులు బీటలు వారి.పగిలిపోతున్నాయి. శత్రువు వెన్నాడుతోన్నట్లు మబ్బులు, వెనకాల ఉరుములు. బస్‌స్టాండ్ రోడ్డు మీద నీళ్లు పారుతున్నాయి. ఆకాశం భూమ్మీద పగబట్టినట్టు కసిగా నీళ్ళు కుమ్మరిస్తోంది.

'సంభవతో యహాయుడో హేయ్‌పారే.' కిల్లీకొట్టు దగ్గర ఒకడు.

'అంటే?' రామం.

'ఇది తుపానులా ఉంది' పట్నాయక్.

రామం ముఖం చిన్నబోయింది ఇవ్వాళ శారద వసుంది. ఈ తుపానులూ గాండుమారాలూ మమ్మల్ని విడదీయలేవు. ఎక్కణ్ణించో పరుగెత్తుకుంటూ వెంకట్రావ్ వచ్చాడు. తల నీళ్లు విదిలించుకుంటూ రామాన్నీ, పట్నాయక్‌నీ చూసి 'ఓరి మీ రిక్కడా! ఏళ్లిటిట్లా వొచ్చారు?' అన్నాడు.

'విజయనగరం బస్‌కోసం' అన్నాడు పట్నాయక్.

'ఎవరొస్తున్నారు; అత్తగారా?'

'కాదు' అన్నడు పట్నాయక్.

'మరింకెవరు?'

పట్నాయిక్ జవాబు చెప్పలేదు. 'ఓ ఫ్రెండ్' అన్నాడు రామం.

'నేనూ విజయనగం బస్ కోసమే. మా అత్తగా రొస్తోంది. మామూలుగా అయితే నేను బస్ దగ్గరికి రాను. ఓ వాన, అందులో ఆవిడ ఆ..బాయి జాడి తెస్తోంది. సాయం లేకపోతే అం ఆవకాయా గంగపాలే.'



'ఎక్కడ పెట్టించుకొన్తోం దేమిటి?' పట్నాయక్.

'నూజివీడు...' వెంకట్రావ్, పట్నాయక్ నూజివీడు మామిడికాయలు, ఆవకాయరకాలు, అందులో ఉల్లి ఆవకాయ రుచి, క్రికెట్ — ఇంజనీర్ ఫాస్టెస్ట్ సెంచరీ, వోరెల్ నైట్ హుడ్, రాజకీయాలు, మునిసిపాలిటీ మురికికాలవలు, గోరీలు, స్మశానాలు ... ఇత్యాదుల గురించి మాట్లాడుకుంటున్నారు. రామం వరండా చివరకు వచ్చి నుంచున్నాడు. మేఘాలు నీళ్ళు చిమ్ముతునే ఉన్నాయి. ఎల్చటి కోలకళ్ళ అమ్మాయి రిక్షాలో గం తడుస్తూ వెళ్తోంది. శారద చెవుల ంకా రింగు లున్నాయో లేదో చూడాలి.

* * *

శారద ఓరోజు వాళ్ళ స్నేహితురాలి ంగులు పెట్టుకొచ్చింది. కోలముఖానికి కొత్త అందం. ఉల్లాసంగా కబుర్లు ప్తోంది శారద. జడలో జాజిపూలు ఎలో పొంగుతున్నాయి. పెదవుల ంచి నవ్వు ఆపుకుంటున్న శారద ఖానికి ఆ రింగుల తళతళ గొప్ప గసిచ్చింది.

'ఇందాకట్నుంచి చూస్తున్నాను, రింగులు న్నాయో లేదో చెప్పవేం?' అంది ద.

రామం నవ్వి పూరుకున్నాడు.

'గొప్ప! బావుందో లేదో చెప్పమంటే చేస్తావేం?'

శారదకి కోప మొస్తే కిందిపెదవి చిగురుటాకులా అదురుతుంది. కళ్ళలో పాప కొస కొస్తుంది. మామూలుగా అయితే రామం మళ్ళీ నవ్వి ఇంకా స్నేపు ఉడికించేవాడు. ఆరోజు శారదకి ఆ రింగులు గొప్పగా నప్పినై.

'బావున్నాయి" అన్నాడు.

'నిజం, శారద కళ్ళలో మెరుపు.

'నిజం, చాలా బావున్నాయి, నీవేనా?

'ఊఁ' తనకు బావున్నాయని మళ్ళీ మళ్ళీ అనిపించుకోవాలి.

'ఐతే నేను ఉంచేసుకుంటాను.'

'ఊఁ!'

'ఎప్పుడూ పెట్టుకుంటానేం?'

'ఊఁ'

జీవితాన్ని కలిసి అనుభవిస్తున్న వాళ్ళుతప్ప అలా మాట్లాడుకోగలరా? అవును. అందుకే శారద వచ్చేస్తోంది. తన్నించి ఇహ విడిచిపోదు.

* * *

వర్షం తగ్గలేదు. రామం చూపు లన్నీ విజయనగరం రోడ్డుపైన ఉన్నాయి. ఇంతల్లో వానసీ చీకటినీ చీల్చుకుంటూ బస్ వచ్చింది. వర్షంలో తడుస్తూ ముగురూ బస్ దగ్గిరికి పరుగెత్తారు. అది మూడుగంటలకి రావాల్సిన బస్, నాలుగ్గంటలు ఆలస్యంగా వచ్చింది. గజపతినగరందగ్గర వాగు రోడ్డుమీదికి పొంగిందిట. ఆ తర్వాతకూడా దోవలో రెండు కొండవాగులు పూటుగా పారు

తున్నాయిట. ఈబస్సు ఎట్లాగైతేనేం ఈడ్చుకొచ్చింది. రామం కంగారుపడి పోయాడు.

'అయితే ఇక్కడకు అరుగంటల కొచ్చే బస్ బయలుదేరిందా ?' అడిగాడు రామం.

'ఏమో తెలియదు' సమాధానం.

'అయితేనా అవకాయజాడీ లేంగాను?' వెంకట్రావ్.

'వాగులు పొంగినా అంతలో తీసి పోతాయి బస్సులొచ్చేస్తాయి; మరేం పర్వాలేదు' వార్త.

రామానికి ఊరట కల్గింది. బస్ తప్ప కుండా వస్తుంది. శారద తప్పకుండా వస్తుంది.

మళ్ళీ హోటల్ వరండాలో కొచ్చి నుంచున్నారందరూ. వాన తగ్గలేదు. వచ్చే పోయే లారీలు నీళ్ళు చిందగొడ్తున్నాయి. విజయనగరం పోయే లారీల్లో ఎక్కి వెళ్దామా అనిపించింది రామానికి. పట్నాయక్‌కి చెప్తే వేళాకోళం చేస్తాడని ఊరుకున్నాడు. ఎనిమి దవుతోంది.

'ఏం రాంబాబూ! మన భోజనం....'

'శారద రాకుండానే......'

పట్నాయక్ ఏం మాట్లాడలేదు శారద రాదనే నమ్మకం అతనిలో గట్టిపడ్తోంది. 'అయితే నే నింటి కెళ్ళి చెప్పొస్తాను. ముగ్గురికీ ఏర్పాటు చెయ్యమని.'

'అక్కర్లేదులే; ఏదో హోటల్లో తిందాం.'

'మరిప్పుడు కాస్త కాఫీ అన్నా...'

'పద.'

ముగ్గురూ హోటల్లోకి నడిచారు. వెంకట్రావ్, పట్నాయక్ వూరగాయల సంగతి వొదిలేసి, ఇప్పుడు వొరుగులు, వాటి ప్రాశస్త్యం. కొత్తిమెరకారం, పులిహోర తిరగమోత, దోసకాయ పచ్చడి బద్దలు. వాళ్ళ బొంద మాట్లాడ కుంటున్నారు. వాన ఉధృతం తగ్గింది. దూరంగా ఎవరో విలవిలైంది పోగొట్టు కుని ఏడుస్తున్నట్లు వాన హోరు సన్నగా వినిపిస్తోంది. వాన తగ్గినకొద్దీ రామంలో ఆశ హెచ్చుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ పట్నాయక్ శారద రాదని ఖాయం పర్చుకుంటున్నాడు ......

* * *

ఇట్లాంటి వానలోనే శారద ఒకరోజు తనకోసం పరుగెత్తుకొచ్చింది. ఆనాడు రామం పుట్టినరోజు. అతను అంతక్రితం జ్వరం పడ్డాడు. పథ్యం పెట్టి వారం రోజు లయింది. ఇంకా బయటికి వెళ్ళటంలేదు. పుట్టినరోజని శారద చెప్పేదాకా రామానికి జ్ఞాపకం లేదు సాయంత్రం తప్పక వస్తానంది.

ఫ్రెండ్‌ని రైలెక్కించి రావాలి. వర్షం పట్టుకుంది. వాన విరుచుకుపడుతోంది. గాలి ఎడాపెడా కొడ్తోంది. ఏడయింది, ఎనిమి దయింది ఇంక శారద రాదను న్నాడు. రామం. తను భోంచేద్దామని లేస్తుండగా శారద వచ్చింది. సాంతం తడిసిపోయి. రామం అట్లాగే కళ్ళప్ప గించి చూస్తూ ఉండిపోయాడు. జుట్టునుంచి రెళ్ళు మొహంమీదికి కారిపోతున్నాయి.

'పాడువాన... ఆలస్య మైపో యింది... నాకోసం ఎదురు చూస్తున్నావు దూ...... వెధవ్వాన... రిక్షా దొర ందే... నడిచొచ్చాశాను... మాటల ధ్య నవ్వులు పొదుగుతూ చెప్పింది.

రామానికి నోట మాట రాలేదు. గాగే చూస్తూ నుంచున్నాడు. బట్టలు ర్చుకుని వొదినచీర కట్టుకుని, తల బెట్టుకుంటూ వచ్చింది. తనకి దగ్గ డి భోజనం పెట్టించింది. మాటలమధ్య ద నవ్వితే నీలిమేఘంలో మెరుపు సిన ట్లుంటుంది రాత్రి పొద్దుపోయే కబుర్లు చెప్పింది. రాత్రి కక్కడ గోమని వొదిన ఎంతచెప్పినా విన ా ఇంటికి బయలుదేరింది. నేను వస్తా నన్నాడు రామం. 'వద్దు చలి అంది. రామం గుమ్మంలో న్నాడు.

క నే వెళ్తాన్లే.' అంది శారద.

ు ఇంటిదాకా వస్తా.'

మ్మో వద్దు... నా కేం భయం లేదు. నీ ఆరోగ్యం సరికానీ. ఆతర్వాత నాకు తోడు నువ్వే...' వెళ్ళిపోయింది శారద చీకట్లో శారద నవ్వు దూసుకు పోయింది

*   *   *

పదవుతోంది, మళ్ళీ వర్షం హెచ్చు తోంది. రామం, పట్నాయిక్ కళ్ళన్నీ విజయనగరం రోడ్డుమీదే. వెంకట్రావ్ బస్ వస్తే లేపమని హోటల్లో ఓ మూల కుర్చీలో జోగుతున్నాడు. పట్నాయిక్ ఆశ వొదులుకున్నాడు. ఆమాట సూచనగా నైనా బయటికి అనలేకపోతున్నాడు. ఇంకో పావుగంట, ఇరవై నిముషాలు.. ఇరవై అయిదో...ఇంతలో రోడ్‌మీద హెడ్‌లైట్‌లు వెలిగాయి. అదిగో... పరుగెత్తా రిద్దరూ... అది బస్ కాదు; లారీ. ఇక్కడకు రావలసిన ఆరుగంటల బస్‌గురించి వాకబుచేశారు. లారీడ్రైవర్ ఒరియాలో చెప్తున్నాడు. 'అంచే' అన్నాడు రామం ఆత్రంగా.

వాగులు పొంగాయన్న సంగతి తెలిసి, ఈ తుఫాను చూసి ఆ బస్ విజయనగరం నుంచి అసలు బయలు దేర లేదని తెలిసింది.

రామం తూలిపడబోయాడు. తనలో తను గొణుక్కుంటున్నాడు — అంతే... అంతే...

పదిన్నరకు హోటల్ రేడియోలో 'ఎతికిరె సేసేలా'

'అంచే...'

'ఇంతటితో సమాప్తం.'